18వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,8 ఫిబ్రవరి 2025


# ఇష్టపడి చదివి ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులు కావాలి

**- ఎంఈఓ వెంకటేశ్వర్లు**



**చింతూరు, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదివితే ఉత్తీర్ణులవడం కష్టం కాదని మండల విద్యాశాఖ అధికారి జి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ తీసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు ఇంకా నెల రోజులు మాత్రమే ఉన్నందున విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి అత్యుత్తమ మార్కులతో పాస్ అవ్వాలని విద్యార్థులను ఆశీర్వదించారు, ఇష్టపడి చదివితే 10వ తరగతి పాస్ అవ్వడం కష్టమేమి కాదని విద్యార్థులకు ఉపదేశించారు. పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు విద్యార్థులంతా విధిగా హాజరుకావాలని కోరడం జరిగింది, గత విద్యా సంవత్సరం చింతూరు జడ్పీ పాఠశాల డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది అని, ఈ సంవత్సరం కూడా ఆ విజయాన్ని చింతూరు జిల్లా పరిషత్ పాఠశాల కైవసం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ తరపున ప్రత్యేక బహుమతులు అందజేయబడునని విద్యార్థులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు సుబ్బయ్య, సుజాత, స్వాతి, నాగరాజు, పెంటమ్మ, భద్రయ్య, శ్రీరామ్, క్లస్టర్ సిఆర్‌పి బొగ్గ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పెట్రో రీసైక్లింగ్ యూనిట్‌పై...

# సివిల్ సప్లై దాడులు


రోడ్డుపై తిరగడానికి అనుమతులు లేకుండా వున్న ఐవోసిఎల్ ట్యాంకర్


తనిఖీలు నిర్వహిస్తున్న సివిల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు

- కంపెనీలో ఉన్న రెండు రకాల ఆయిల్స్ ఎనాలసిస్ కొరకు శాంపిల్స్ సేకరణ
- అనుమతులు లేని ఐవోసిఎల్ ట్యాంకర్లు గుర్తింపు
- ఇంజన్ మడ్ ఆయిల్ నుండి రీసైకిల్ ఇంజన్ ఆయిల్ తయారీకి అనుమతులట?
- కానీ అమ్మేది బయోడీజిల్
- ఇది ఎలా సాధ్యమో డిఎస్‌వో అధికారిణి తెలపాల్సి వుంది?
- నిద్రమత్తులో విజిలెన్స్ అధికారులు!
- సివిల్ సప్లై ఫామ్ 3 అనుమతులు ఉన్నాయా
- ఫైర్ సేఫ్టీ ఎన్‌ఓసి అనుమతులు ఉన్నాయా
- ఫ్యాక్టరీస్ శాఖ అనుమతులు ఉన్నాయా
- ఈ ఫ్యాక్టరీ నుంచి నిత్యం కలుషిత వాయువులు విడుదల
- పిసిపి విశాఖపట్నం రెన్యువల్ సర్టిఫికెట్లు ఉన్నాయా !


ఎస్.ఎ.ఎఫ్. పెట్రోలియం కంపెనీలో ఎనాలసిస్ కోసం సేకరించిన రెండు రకాల శాంపిల్స్

**కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

కాకినాడ రూరల్ నియోజకవర్గం సర్పవరం గ్రామంలో గల ఆటోనగర్‌లో ఎస్.ఎ.ఎఫ్ పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశాలతో రూరల్ ఎంఎస్‌వో, కాకినాడ రూరల్ రెవెన్యూ సిబ్బంది, సర్పవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది మేరుపు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఐవోసిఎల్ ట్యాంకర్ నెం. ఎపి247సి3546 మరియు రెండు బలేరో నెంబర్లు ఎపి 39ఎక్స్ 9853, ఎపి 39 టిసి 7979 నిలిపి వున్నట్లు గుర్తించారు. ఐవోసిఎల్ ట్యాంకర్‌కి ఫారం ఎఫ్ లేదని సివిల్ సప్లయి అధికారులు గుర్తించారు. ఈ కంపెనీలో నిల్వ వున్న రెండు రకాల ఆయిల్స్‌ని రెండు బోటిల్స్ లో తీసి ఎనాలసిస్ కోసం శాంపిల్స్ సేకరించారు.అసలుఆటోనగర్‌లోనిఈపెట్రోలియం కంపెనీలో ఏం జరుగుతుంది, ఏ పెట్రోలియం ప్రొడక్ట్స్ మత్స్యకారులకు పబ్లిక్‌గా బిల్లులు ఇచ్చి మరీ అమ్ముతున్నారు.వీరు బయోడీజిల్ గా అమ్మే దానికి జిఎస్టి కడుతున్నారా... ఎక్కడ నుంచి ఈ నకిలీ ఎల్‌డిఓ ఆయిల్ వస్తుంది, దీని వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులు ఎవరు..వారి చీకటి కోణాలను ఉంటే వెలగులోకి తీయాల్సింది జిల్లా పౌరసరఫరాల అధికారిణి ప్రసన్నగా అధికారులు చెబుతున్నారు.ఈ కంపెనీ నిర్మాణనకు ఏయే ప్రభుత్వ శాఖల నుంచి ఎటువంటి అనుమతులు ఇస్తూ ఎన్‌వోసీలు జారీ కాబడ్డాయి .అవి అన్నీ ఫోర్స్‌లో ఉన్నాయా అన్నది సివిల్ ,పోలీస్ , విజిలెన్స్ అధికారులు నిగ్గు తేల్చాలి.ఈ పెట్రో కంపెనీ నుంచి విష వాయువులు తీవ్రంగా వ్యాపిస్తున్నారు. ఇంద్రపాలెం రోడ్డు నుంచి సామర్లకోట వెళ్ళే దారిలో రోడ్డపైకి, ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో ఈ పెట్రోలియం కంపెనీ నుంచి వచ్చే వాయువుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు నిత్యం పడుతూనే ఉన్నారు. అక్కడి ప్రజలకు కళ్ళు మసకబారడం, ఊపిరితిత్తుల్లో మంట, దగ్గు, వికారం, వాంతులు అవుతుండడం ఇక్కడి నివాసిత ప్రజలకు సర్వసాధారణ మని చేబుతున్నారు. ఏది ఏమైనా అన్ని శాఖల సంబంధిత అధికారులు ఈ పేట్రోలియం కంపెనీలో తనిఖీలు నిర్వహించి నకిలీ డీజిల్ ఆయిల్ రాకెట్ మాఫియా ఉంటే చేధించడంతో పాటు, ఈ కంపెనీ నుంచి వచ్చే పొల్యూషన్ విష వాయువులు, ఈ కంపెనీ నుంచి బయటకు వదులుతున్న ఓ రకమైన నల్లని మడ్ ను రైలు పట్టాలవైపు బయటకు వదులుతున్నారు. దీంతో తీవ్ర దుర్గంధం వెధజల్లు తుందనిప్రజలు ఆవేదనతో చెబుతున్నారు. దీనిపై ప్రత్యేక తనిఖీలు,వాయువులు పెరా మీటర్లతో చెక్ చేయ్యాలని కలెక్టర్ షాన్మోహన్ , జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలను ప్రజలు వేడుకుంటున్నారు.




**తీవ్ర వాయు కాలుష్యం..**

ఈ పెట్రోలియం కంపెనీ వల్ల ఆటోనగర్ చుట్టుపక్కలగల సర్పవరం నివాసితులకు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. నిజాయితీ గల పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్ రావు, ఫ్యాక్టరీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ లు తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర యూత్ బాస్కెట్‌బాల్ కెప్టెన్‌గా మోడరన్ విద్యార్థి హర్షతేజ



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర యూత్ బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు పట్టణంలోని స్థానిక కృతివెంటి పేర్రాజు పంతులు క్రీడాప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ బాస్కెట్ బాల్ టీమ్‌కి మోడరన్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న కొడమంచిలి హర్షతేజ కెప్టెన్‌గా ఎన్నికయినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ ఈ నెల 8 నుండి 11వ తేదీ వరకు పిఠాపురంలో జరిగే రాష్ట్ర యూత్ బాస్కెట్‌బాల్ టీమ్‌కి కెప్టెన్‌గా హర్షతేజ ఆడతాడని తెలిపారు. ఈ సందర్భంగా హర్షతేజని అధినేత జి.వి.రావు, రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.చక్రవర్తి, ప్రముఖ వైద్యుడు డాక్టర్. చెలికాని స్టాలిన్, హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు, హైస్కూల్ స్టాఫ్ ఆత్మీయంగా అభినందించారు. కెప్టెన్‌గా హర్షతేజ ప్రతిభ చూపించి రామచంద్రపురం పట్టణానికి మంచి పేరు తీసుకునిరావాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేసారు.

## కేజీబివి పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : వై.రామవరం మండలం చవిటి దిబ్బలు పంచాయతీ తోటకూర పాలెం కస్తూరిబాయి బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు అనారోగ్యానికి గురైయ్యారని తెలిసిన వెంటనే ఆ పాఠశాలను పరిశీలించి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని రంపచోడవరం అడిషనల్ డిఎం అండ్ హెచ్‌ఓ జి.శిరీష పేర్కొన్నారు. తోటకూరపాలెంలోని కస్తూరిబాయి బాలికల ఆశ్రమ పాఠశాలలో కొంతమంది విద్యార్థులకు అనారోగ్యంగా ఉందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి దృష్టికి రాగా వెంటనే పరిశీలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కస్తూరి బాయి బాలికల పాఠశాలకు వెళ్లి విద్యార్థులు అందరికీ వైద్య సేవలు నిర్వహించడం జరిగిందని, కొంతమంది విద్యార్థులకు వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా మరి కొంతమంది విద్యార్థులు వాంతులు విరోచనాలతో బాధపడుతున్నారని, అదేవిధంగా మరికొంతమంది విద్యార్థులు గాలి బిల్లలతో బాధపడుతున్నారని ఎడిఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. ఈ బాలికల ఆశ్రమ పాఠశాలలో మరొక విద్యార్థికి వాంతులు విరోచనాలు వలన బాధపడుతున్నారని మెరుగైన వైద్య సేవలు కొరకు ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ఈ విద్యార్థికి మెరుగైన వైద్య సేవలు అందించి, ఎప్పటికప్పుడు మోనటరింగ్ చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ ఆశ్రమ పాఠశాలలో ప్రాథమికంగా ఫుడ్ పాయిజన్ కాలేదని ప్రాథమిక నివేదిక ప్రాజెక్ట్ అధికారికి సమర్పించడం జరిగిందని ఆమె తెలిపారు. త్రాగునీరు శాంపిల్స్ టెస్టింగ్‌కి పంపడం జరిగిందని ఆమె తెలిపారు.

## వద్దిపర్రులో సోమేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ట





ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని వద్దిపర్రు గ్రామంలో నూతనంగా పునర్ నిర్మించిన సోమేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరవు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంపాదనలో కొంత ఆధ్యాత్మికంగా 18 లక్షల విరాళం అందించిన దాతలు వాకలపూడి రంగరాయ ప్రసాద్, సులోచన దేవి దంపతులను అభినందించారు. దాతలు చేపట్టిన ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, సర్పంచ్ జుజ్జవరపు శ్యామల హరిబాబు, మండల టిడిపి మాజీ అధ్యక్షులు ముళ్ళపూడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## తోటి కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేసిన భవన నిర్మాణ కార్మికులు



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భవన నిర్మాణ కార్మికుడు వెచ్చం బుజ్జికి తోటి కార్మికులు శుక్రవారం ఆర్థిక సహాయం అందచేశారు. రాజవొమ్మంగి గ్రామానికి చెందిన బుజ్జికి స్థానిక శ్రీ విఘ్నేశ్వర తాపీ మేస్త్రీల సంఘం నాయకులు రూ 6వేలు ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది.ఈ సందర్భంగా తాపీమేస్త్రీల సంఘం మండల అధ్యక్షులు సిగిరెడ్ల వీరబాబు మాట్లాడుతూ.తమ సంఘం తాపీ మేస్త్రీలు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారిని గుర్తించి సంఘము నుండి ఐక్యంగా కొంత ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు.నిరుపేద కుటుంబానిక చెందిన వెచ్చం బుజ్జి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు.ఈ మేరకు బాధితుని ఇంటి వద్దకు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి కుటుంబ సభ్యులును అడిగి తెలుసుకుని వారికి ఆర్థిక సహాయం అందజేశారు. బుజ్జి కుటుంబ సభ్యులు తాపీ మేస్త్రి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర తాపీ మేస్త్రి సంఘం నాయకులు ఎన్ రామకృష్ణ,పినపాత్రుల బుజ్జి, టీ నూకరాజు వి దుర్గాప్రసాద్,పి నాగు, హెచ్చం శ్రీను,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖండవల్లి రీసర్వే తీరుపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రశాంతి

- విలేజ్ సర్వేయర్లు తాము పనిచేసే గ్రామంలో నివాసం ఉండాలి
- గ్రామసభ మినిట్స్ బుక్ నిర్వహణ సరిగా లేదు - వ్యక్తిగత నోటీసులు అందించకపోవడంపై అసహనం
- ప్రాథమిక వ్యవసాయ సంఘాల సిబ్బంది, రైతుభరోసా కేంద్రాల సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి





**పెరవలి, మేజర్ న్యూస్ :** రెవెన్యూ సదస్సులలో వచ్చిన గ్రీవెన్స్ లు గ్రామసభలలో వచ్చిన గ్రీవెన్స్ ల పరిష్కారంలో విలేజ్ సర్వేయర్లదే కీలకపాత్ర అని విలేజ్ సర్వేయర్లు తాము పనిచేసే గ్రామంలోనే నివాసం ఉండాలని తద్వారా ప్రజలకు అందుబాటులో ఉండటమే కాకుండా భూ యజమానులకు అర్జీదారులకు మెరుగైన సేవలు అందించవచ్చని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. ఫిబ్రవరి 7వ తేదీ శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా రీసర్వే జరుగుతున్న ఖండవల్లి గ్రామానికి ఆకస్మిక తనిఖీ నిమిత్తం వచ్చిన కలెక్టర్ ప్రశాంతి అక్కడి అధికారులతో రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఖండవల్లి గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనితీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వీఆర్వోలను భూ యజమానులకు వ్యక్తిగత నోటీసులు ఎన్ని జారీ చేశారని ప్రశ్నించగా వారు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత నోటీసులు 50 శాతం మందికి కూడా అందలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభ మినిట్స్ బుక్ నిర్వహణ సరిగా లేదని పెరవలి తాసిల్దార్ డి అచ్యుత కుమారి దృష్టికి తీసుకువచ్చి వెంటనే వీటిపై రివ్యూ చేయాలని ఆదేశించారు. ఖండవల్లి గ్రామంలో రిసర్వే కు 11 టీములను కేటాయించినప్పటికీ వారిలో వారికే సమన్వయం లేదని ఆయా టీములవారు వారికి అప్పగించిన విధులు బాధ్యతలు ఏమిటో వారికే తెలియడం లేదని దీనిపై ఏడి బి లక్ష్మీనారాయణ ఆర్డిఓ రాణి సుష్మితలు చొరవ తీసుకుని రివ్యూ మీటింగ్ నిర్వహించి వారికి అవగాహన కల్పించాలని రోవర్ వైస్, టీం వైస్, రివ్యూ జరగాలని ఆమె ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు కూడా బాధ్యత తీసుకుని భూ యజమానులకు రీసర్వే పై అవగాహన కల్పించాలని ఖండవల్లి సర్పంచ్ పులిదిండి నాగరాజును కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వేలో భూ యజమానులు అందరికీ న్యాయం జరగాలనదే తమ ధ్యేయమని ఆమె అన్నారు. రీసర్వే ద్వారా మూడు టార్గెట్లు పెట్టుకున్నామని విలేజ్ బౌండరీలు, బ్లాక్ బౌండరీలు( ప్రతి 250 ఎకరాలను ఒక బ్లాక్ గా గుర్తించి) ,గవర్నమెంట్ ల్యాండ్స్ గుర్తించడం అనేవి జరుగుతున్నవని ఇప్పటికీ విలేజ్ బౌండరీలు గుర్తించడం జరిగిందని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. త్వరలో ఆన్ స్పాట్ ఉత్తర్వులు ఇవ్వడానికి జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు పెరవలి మండలానికి వచ్చి రెవెన్యూ సదస్సులలో వచ్చిన గ్రీవెన్స్ లు, గ్రామసభల్లో వచ్చిన గ్రీవెన్స్ లు అక్కడికక్కడే సరి చేస్తారని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి గ్రామ సర్పంచ్ పులిదిండి నాగరాజు, ఆర్డీవో రాణి సుస్మిత, సర్వే విభాగం ఏడి బి లక్ష్మీనారాయణ, తాసిల్దార్ డి అచ్యుతకుమారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల విజయం కోరుతూ మంత్రి సుభాష్ విస్తృత ప్రచారం

- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపు



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోరుతూ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం విస్తృత పర్యటన చేపట్టారు. ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపుకు విద్యావంతులంతా కృషి చేయాలని కోరారు. తొలుత శుక్రవారం రామచంద్రపురంలోని విఎస్ఎం కళాశాలలో సిబ్బందిని, విద్యార్థులను కలిసి కూటమి అభ్యర్థి రాజశేఖర్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం అన్నయ్య పేట, తోటవారి వీధి, గుబ్బలవారి పేటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమమే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం చేకూరుస్తుందని అన్నారు.

గత సార్వత్రిక ఎన్నికల్లో విద్యావంతులు కూటమి పక్షాన నిలబడి సంపూర్ణ మద్దతు ఇచ్చారని, అదే వరవడి కొనసాగించి కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు, సేవాగుణం కలిగిన రాజశేఖర్ ను బలపరచాలని కోరారు.రాష్ట్ర పురోభివృద్ధిని కోరుకునే విద్యావంతులంతా కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఊహించని రీతిలో రాష్ట్ర అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా సాగుతున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన స్వర్ణాంధ్ర విజన్ -2047 దిశగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావులు మాట్లాడుతూ బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు గ్రామ గ్రామాన, ప్రతీ ఓటరును కలిసి కూటమి ప్రభుత్వ లక్ష్యం, గత ఎనిమిది నెలల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వివరిస్తూ ఓటు అడగాలని సూచించారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారికి పట్టు వస్త్రములు సమర్పించిన అన్నవరం దేవస్థానం ఈవో



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానం ఈవో అన్నవరం దేవస్థానానికి దత్తత ఆలయం అయిన అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామివారికి ది.7.02.2025 తేదీన కళ్యాణం మహోత్సవం సందర్భంగా అన్నవరం దేవస్థానం తరపు నుండి ఈవో వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారికి పట్టు వస్త్రములు సమర్పించారు.



## 10న నులుపురుగుల నివారణ మాత్రల పంపిణీ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఈ నెల 10వ తేదిన జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవం మాప్-అప్ డే నిర్వహించడం జరుగుతుందని, కాకినాడ జిల్లా డిప్యూటీ డిఎం & హెచ్ఓ డా.సరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బిడ్డను నులుపురుగుల బారిన పడకుండా నివారణ చర్యల ద్వారా నులుపురుగుల రహితంగా సమాజాన్ని తీర్చిదిద్దాలని ఆ దిశలో మార్పునకు ప్రభుత్వం ఫిబ్రవరి 10వ తేదిన, 17వ తేదిలలో నులుపురుగుల నివారణ మాత్రలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. 1 నుండి 19 సం.ల మధ్య వయసు గల వార్కి 10వ తేదిన ఒకే మోతాదులో నులుపురుగుల నివారణ మాత్రలు అందజేయడం జరుగుతుందని, అలాగే17వ తేదిన ఒకే మోతాదులో మాత్రలు అందించడం ద్వారా మాప్ ఆఫ్ డేను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బడి మానేసిన పిల్లలతో సహా విద్యార్థులందరికి లక్ష్యం చేరే విధంగా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుందని డిప్యూటీ డిఎం & హెచ్ఓ డా.సరిత తెలిపారు.

# అసంఘటిత రంగంలోని కార్మికులందరినీ 'ఈ-శ్రమ్' పోర్టల్ నందు నమోదు చేయాలి

**- ఈ-శ్రమ్ పోర్టల్ నందు వివరాలు నమోదుపై అసంఘటిత కార్మికులకు అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లాలో అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులను ప్రతీ ఒక్కరిని'ఈ-శ్రమ్' పోర్టల్ నందు మార్చి 31లోగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ సమేవేశపు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి జిల్లాస్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులు పురపాలక సంఘాల కమిషనర్లు, ఎంపీడీవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. అసంఘటిత కార్మికులను 'ఈ-శ్రమ్' పోర్టల్ నందు నమోదు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో 'ఈ-శ్రమ్'పోర్టల్ పై అసంఘటిత కార్మికు అవగాహన కల్పించేందుకు రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జేసీ రాహుల్ మీనా, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షలకుపైగా అసంఘటిత రంగంలో కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. వారికి సామజిక భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అందించేందుకు వారందరినీ 'ఈ-శ్రమ్' పోర్టల్ నందు నమోదు చేయవలసి ఉందని ఆయన తెలిపారు. ఈ పథకంలో చేరేందుకు 16 నుండి 59 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని, ఆదాయపు పన్ను చెల్లించనివారు, ఎంప్లాయిస్ ప్రోవిడెంట్ ఫండ్ మరియు ఎంప్లాయిస్



స్టేట్ ఇన్సూరెన్సు సదుపాయం లేనివారు అర్హులన్నారు. 'ఈ-శ్రమ్' పోర్టల్ నందు నమోదైన ప్రతీ కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కింద రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉచితంగా కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అనుబంధ ఉపాధి పనివారు, చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, నర్సరీలు, ఉద్యానవనాలు పనివారు, పాడిపరిశ్రమ, ఉమ్మడి వ్యవసాయదారులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, భవన నిర్మాణం, అనుబంధ రంగాలలో పనిచేసే తాపీ, తవ్వకం, రాళ్లు కొట్టేపని, సెంటరింగ్, రాడ్ బెండింగ్, ప్లంబింగ్, సానిటరీ, పెయింటర్, టైల్స్, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, ఇటుక సున్నం బటీలు, రిగ్గర్లు, కాంక్రీట్ మిక్సర్, బావులు తవ్వడం, పూడిక తీత, టైలారింగ్, ఆటోమొబైల్, రవాణా రంగంలోని డ్రైవర్లు, హెల్పర్లు, చేతివృత్తులు, కులవృత్తుల ఉపాధి హామీ, ఆశా వర్కర్లు, స్వయంసహాయక సంఘాలు, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం పనివారు, తదితర అసంఘటిత రంగంలో పనిచేసే ప్రతీ ఒక్కరూ అర్హులని జిల్లా కలెక్టర్ వివరించారు. 'ఈ-శ్రమ్' పోర్టల్ నమోదుకు అవసరమైన సమాచారంతో దగ్గరలో గ్రామ/వార్డ్ సచివాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్లలో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని, లేదా మొబైల్ నుండి ఒఒఒ.వంష్ట్రతీఖఎ.స్త్రశీఆ.ఱఅ వెబ్సైటులో వివరాలు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ, గృహ నిర్మాణ, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, పంచాయతీ రాజ్, రహదారులు, భవనాలు, ఆర్ డబ్ల్యుఎస్‌బీ పురపాలక సంఘాలు, తదితర శాఖల పరిధిలో పనిచేసే నిర్మాణ కూలీలు, పారిశుధ్య కార్మికులు, వీధి వ్యాపారులు, అసంఘటిత రంగంలో కార్మికులుగా పనిచేస్తున్నవారందరిని 'ఈ-శ్రమ్' పోర్టల్ నమోదు ఆవశ్యకతపై సంబంధిత శాఖల అధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులకు అవగాహన కలిగించి, మార్చి 31లోగా నమోదు చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు.

ఎంఎస్‌ఎంఈ సర్వేను వేగవంతం చేయాలి..

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

జిల్లాలో చేపట్టిన ఎంఎస్‌ఎంఈ సర్వే పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థితిగతులపై రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయి సర్వే చేపట్టిందన్నారు. క్షేత్రస్థాయి అధికారులు ఈ సర్వే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి తమ పరిధిలోని వ్యాపారాలు, పరిశ్రమలకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు సేకరించి, ప్రత్యేక ఆప్ లో సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఈ సర్వేను రానున్న మార్చి 05 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ బులిరాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## జడ్డంగి పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ కల్పశ్రీ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి గ్రామ శివారు జిసిసి పెట్రోల్ బంకుకు కేటాయించిన స్థలాన్ని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ శుక్రవారం పరిశీలించారు. పెట్రోల్ బంక్ మంజూరుకి సంబంధించి రెవెన్యూ కార్యాలయం నుండి పూర్తి స్థాయిలో క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తహసిల్దార్ సత్యనారాయణం తెలిపారు. అలానే ఎన్ హెచ్ 5 16 జాతీయ రహదారికి చెంది గ్రామాల్లో, అలానే మడేరు వాగు చెక్ డాంకు రైతులు వెళ్లడానికి వీలుగా అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేయాలని జడ్డంగి గ్రామస్తులు సబ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సబ్ కలెక్టర్ వెంటరెవెన్యూ అధికారులు, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, గ్రామ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, రవి కుమార్, గంగాధర్, కామేష్ తదితరులు ఉన్నారు.

## యర్రవరంలో గ్రాడ్యుయేట్ యంయల్‌సి ఎన్నికల ప్రచారం



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా టీడీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు బస్సా ప్రసాద్,టీడీపీ నాయకులు మైరాల కనకరావు గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు,

కూటమి అభ్యర్థి తమఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పలువు యన్ డిఏ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మధ్వ నవమి వేడుకలు



కాకినాడ, మేజర్ న్యూస్ : మధ్వాచార్యులు బదిరికాశ్రమ ప్రవేశ సందర్భంగా నిర్వహించే మధ్వ నవమి వేడుకలు కాకినాడ మధ్వ సభ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావు నేతృత్వంలో ఘనంగా జరిగింది. తొలుత చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న మధ్వాచార్యుల విగ్రహానికి మాధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్‌చే విశేష పూజలు నిర్వహించబడింది. పంచామృతాభిషేకము, మధు అభిషేకము, పుష్పాలంకరణ, సామూహిక మధ్వ గృహస్థుల గోత్ర నామాల సంకల్పం తో కన్నుల పండుగగా జరిగింది. అనంతరం స్థానిక రామారావు పేట లో ఉన్న మధ్వ సభ ప్రాంగణంలో సుధా పండితులు కానుగోవి వాసుదేవా చార్ బహూకరించిన మధ్వాచార్యుల శిలా ప్రతిమకు మధు అభిషేకాన్ని మధ్వ గృహస్థులచే యాదగిరి పరుశురామాచార్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో చేయించారు. అనంతరం మధ్వ పురోహితులు చిల్లరిగ హనుమంత ఆచార్ మరియు యాతగిరి మద్వేష్ లచే మధ్వాచార్యుల మహిమలను ప్రవచన రూపంలో వివరించారు. అలంకార బ్రాహ్మణులకు నూతన వస్త్రాలను పిఠాపురం మైలవరపు శ్రీనివాసాచార్యులు చే అందజేయగా కమిటీ సభ్యులు బ్రాహ్మణులను సత్కరించారు.కార్యక్రమంలో మధ్వ సభ కమిటీ ఉపాధ్యక్షులు తాడూరి రంగారావు, కోశాధికారి వేముగంటి రాము, కార్యవర్గ సభ్యులు రాచూరి శేషగిరిరావు, చట్టి శ్రీనివాసరావు, టంకశాల సత్యనారాయణ మూర్తి, డాక్టర్ సుసర్ల వెంకటరమణ, సుసర్ల చలపతిరావు, లాయర్ అధరాపరపు మూర్తి, పన్యాల నరసింహారావు బుజ్జి, దేవరకొండ నరసింహారావు, శ్రీనివాసరావు, యశ్వంతరావు శ్రీనివాసరావు, హుండీ సోదరులు, ఉదయగిరి శేషగిరిరావు, డాక్టర్ పాండ్రంగి రమాదేవి, దేవరకొండ రాంజీ, చొల్లంగి ఆలయ అర్చకులు గండికోట శేషగిరిరావు, బారు గోవిందరావు, నీలిమ కమ్యూనికేషన్స్ అధినేత కాకుల వరకు విజయ్ తో పాటు అధిక సంఖ్యలో మధ్వ గృహస్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాద కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు.

## పంచాయతీల అభివృద్ధిని మెరుగుపరచాలి

**- డిఎల్‌పిఓ నర్సింగరావు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** పంచాయతీల అభివృద్ధిని మెరుగు పరచాలనిడివిజనల్ పంచాయతీ అధికారి కె. నర్సింగరావు అన్నారు. మండలంలోని చెరువుకొమ్ముపాలెం, జడ్డంగి,అమీనబాద్, దూసరిపాము, రాజవొమ్మంగి గ్రామ పంచాయతీల ను ఆయన శుక్రవారంవిజిట్ చేశారు.

అలానేచెత్త నుండి సంపద కేంద్రాలు విజిట్ చేసి వాటిని వాడుకలోకి తెచ్చి వర్మీ తయారు చేసి వాటి నుండి వచ్చిన సంపద ద్వారా క్లాప్ మిత్రల జీతాల ఇవ్వడం , పంచాయతీల అభివృద్ధి మెరుగు పరచడం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమములో విస్తరణ అధికారి కె.కోటేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ చవలం తమ్మన దొర, పంచాయతీ కార్యదర్శులు, మండల కంప్యూటర్ ఆపరేటర్ కె. మనోహర్ ఉన్నారు.

## నేటి నుండి భక్తాంజనేయ స్వామి వారి ఏకాహ మహోత్సవాలు

**- ఫిబ్రవరి 8 నుండి 12 వరకు నల్లాకులవారిపాలెంలో స్వామివారి ఉత్సవాలు**

**- పటిక బెల్లం తులాభారం కొరకు భక్తుల ఎదురుచూపు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నల్లాకులవారిపాలెం గ్రామంలో 16వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కన వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఏకాహ మహోత్సవాలు ఫిబ్రవరి 8వ తేదీ శనివారం అత్యంత వైభవంగా ప్రారంభం అవుతాయి. 16 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న నల్లకులవారిపాలెం గ్రామంలో భక్తాంజనేయ స్వామి వారి ఆలయం నిర్మించి 52 సంవత్సరాలు పూర్తికావడంతో ఈ ఏడాది అంగరంగ వైభవంగా స్వామివారి 52 వ వార్షికోత్సవ మహోత్సవాలను నిర్వహించడానికి గ్రామస్తులు ఉత్సవ కమిటీ సంయుక్తంగా ఏర్పాట్లు చేశారు. శనివారం నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలు స్వామి వారికి జరుగుతాయని వేకువజాము నుండి స్వామివారి దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఐదు రోజులు స్వామివారి సన్నిధిలో భక్తులకు వినోద కాలక్షేపం కోసం భజనలు, కోలాట భజనలు, సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. 9వ తేదీన లక్ష్మణ యతేంద్రుల ఆశీస్సులతో హనుమాన్ చాలీసా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 10వ తేదీన స్వామివారికి లక్ష తమలపాకుల పూజ గంధ సింధూర పూజలు జరుగుతాయని వారు అన్నారు. ప్రతిరోజు ఏరికోరిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. 12వ తేదీన భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. స్వామివారి సన్నిధిలో తులాభారానికి వీలుగా కాటా ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ తులాభారానికి భక్తులు ఎదురు చూడటం ఆనవాయితీ అని రద్దీ ఎక్కువగా ఉంటే రెండవ కాటా కూడా ఏర్పాటు చేస్తామని వారు అన్నారు. ఈ ఆలయం చిన్నదైనా స్వామివారు ఎంతో మహిమాన్వితులుగా పేరు ఉండటంతో ఎక్కడెక్కడినుండో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఈ ఉత్సవాలకు తరలివస్తుంటారు సంతానం లేనివారు స్వామివారిని పూజిస్తే సంతానయోగం కలుగుతుందని కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా భక్తాంజనేయ స్వామి పేరు ఉంది స్వామివారిని దర్శించుకోవడానికి ఉత్సవాలను పురస్కరించుకుని ఉపయోగ గోదావరి జిల్లాల నుండి అధిక సంఖ్యలో వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో మంచినీటి సౌకర్యం భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఉత్సవాల జరిగే ఐదు రోజులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలుజరుగుతాయి.కూరగాయలు వర్తక సంఘం, భక్తాంజనేయ స్వామి ఉత్సవ కమిటీ సంయుక్త సహకారంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. స్వామి వారి 52 వ వార్షికోత్సవ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం చలువపందిర్లు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు స్వామివారిని దర్శించుకునే దూరప్రాంత భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉత్సవాలు జరిగే ఐదు రోజులు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

## సామూహిక ఎలుకల నివారణా కార్యక్రమం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎర్రవరం గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారిని బి జ్యోతి ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎలుకలను నిర్మూలించడానికి బ్రోమోడయోలిన్ ఎరను ఎలా తయారుచేయాలో తెలిపారు. 96 పాళ్లు నూకలు తీసుకుని ఇందులో 2 పాళ్లు నూనె,2 పాళ్లు బ్రోమోడ యోలిన్ మందును వేసి బాగా కలిపి దీనిని చిన్ని చిన్ని పొట్లాలుగా చేసుకుని ఎలుకలు ఉన్న బొరియాలలో ఉంచాలన్నారు. ఈ ఎరను ఎలుకలు తిని మరణిస్తాయని వివరించారు. ఈ విధానాన్ని రైతులందరూ సామూహికంగా చేపట్టడం ద్వారా ఎలుకల బెడదను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డెప్యూటీ డైరెక్టర్ హరి, ఏడిఏ మాధవి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్.శర్మ , మండల వ్యవసాయ అధికారిని బి జ్యోతి, సంజీవ్, పంచాయితీ సెక్రటరీ వర్మ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దివిలి కిట్స్‌లో ప్రాంగణ ఇంటర్వ్యూలలో ఎంపిక



పెద్దాపురం, మేజర్ న్యూస్ : కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పట్టాభి-ఆగ్రో ఫుడ్స్ సంస్థ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. దీనిలో భాగంగా 9మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు,

ప్రిన్సిపాల్ డా.మోహనరెడ్డి, ఇఓ జెన్నిబాబు, డీన్ సర్వ రామేశ్వరుడు ట్రైనింగ్ ఆఫీసర్ కె.శివ, ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించినవారిలో ఉన్నారు. అదే విధంగా రాబోవు ప్రాంగణ ఎంపికలలో కూడా తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచాలని కళాశాల ఛైర్మన్ శ్రీనివాసరావు సూచించారు.

## హాకీ టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ డిఎస్ఏ స్టేడియం వేదికగా జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఈవెంట్ ఆర్గనైజింగ్ ఉప కమిటీలను కోరారు.

శుక్రవారం మద్యాహ్నం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో వేదికగా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వాహక కమిటీలతో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ మైదానంలో ఈ నెల 15 నుండి 28వ తేదీ వరకూ 14 రోజులపాటు జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాటు చేసిన వివిధ కమిటీలు సమన్వయంతో పనిచేసి ఈవెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. టోర్నమెంట్‌లో పాల్గొనే జాతీయ స్థాయి క్రీడాకారులకు ఈ పోటీలను క్రీడా వేడుకగా నిర్వహించి, క్రీడాకారులకు మధుర స్మృతిగా నిలిచి ఉండేలా ఆతిథ్యం, సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించారు.

పోటీలకు తరలి వచ్చే క్రీడాకారుల కొరకు సౌకర్యాలతో కూడిన బస కల్పించాలని, కాకినాడ, సామర్లకోట రైల్వే, బస్ స్టేషన్ల నుండి వారి బసకు, బసచోటు నుండి క్రీడా మైదానానికి వెళ్లేందుకు బస్సులు, కార్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. క్రీడాకారుల నమోదు, పోటీల నిర్వహణ సజావుగా జరిగేట్లు ఏర్పాట్లు చేపట్టాలని రిజిస్ట్రేషన్, టెక్నికల్ కమిటీలను కోరారు. అలాగే ఆహార, వైద్యసేవలను ఫుడ్, మెడికల్ ఉపకమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రారంభ, ముగింపు వేడుకల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు, పబ్లిసిటీ, మీడియా సమన్వయం, పారిశుద్యం, ట్రాఫిక్, క్రౌడ్ నియంత్రణ, పార్కింగ్, లేటింగ్ తదితర అంశాలను ఆయా కమిటీల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించి ఆదేశాలు జారీ చేసారు.ఈ సమావేశంలో ఆర్డిఓలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, డిఎస్డిఓ బి.శ్రీనివాసకుమార్, సిపిఓ పి.త్రినాద్, వివిధ ఉప కమిటీల సభ్యులైన అధికారులు పాల్గొన్నారు.

## 'శ్రీప్రకాష్'లో ప్రకృతో రక్షితో రక్షిత:



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం రామారావుపేటలో గల శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలకు తిరుపతికి చెందిన ప్రముఖ పర్యావరణ వేత్త, ప్రకృతి ప్రేమికులు, తిరుపతి నగరంలో ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా పోరును సాగిస్తున్న పోలేటి శివాజీ శుక్రవారం విచ్చేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని, అలా కాకుండా ప్లాస్టిక్ వ్యర్థాలు పెంచితే భవిష్యత్‌లో ఎంతో ప్రమాదం సృష్టిస్తుందని ఆయన తెలిపారు. ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్, పాలీథీన్‌లపై ప్రతీఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, అది విద్యార్థుల నుంచే మొదలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి 8వ బ్రహ్మోత్సవ వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ఎనిమిదవ వార్షికో బ్రహ్మోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల ఆరవ తారీకు నుంచి 9 వ తారీకు వరకు ఈ బ్రహ్మోత్స వేడుకలు నిర్వహించమని తెలిపారు. ఈ వేడుకల్లో ఆరవ తేదీన వీరభద్రుని సంబరం , ఏడవ తేదీన స్వామి అమ్మవార్ల భారీ ఊరేగింపు , తొమ్మిదో తారీఖున స్వామివారి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం జరగనుందని కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఈ ఉత్సవాల్లో గరగ నృత్యాలు , శక్తి వేషాలు , కోలాటం , తీన్మార్ డప్పు వాయిద్యాలు తదితర ప్రోగ్రాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా 108 కన్య బాలికలతో బోనాల కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా భారీ బాణసంచా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త చింతపల్లి భద్ర రావు, కమిటీ పెద్దలు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి వారి 78వ శ్రీరామ ఏకాహ మహోత్సవాలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** నియోజక వర్గం జగ్గంపేట మండలం మల్లిపాక గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి 78వ శ్రీరామ ఏకాహ మహోత్సవాలకు 10 లక్షల రూపాయలతో ఘనంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ గ్రామ పెద్దలు , ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరగనున్నయని, ఎనిమిదో తేదీన అంగరంగ వైభవంగా వివిధ సంస్కృత, సాంఘిక కార్యక్రమాలు, %ణ జీ% ప్రోగ్రాంల కార్యక్రమం మరియు భారీ బాణసంచాతో స్వామివారి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. స్వామివారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపవరపు నూకాపతిరావు దుల్లా అనిల్ రెడ్డి ఆంజనేయులు రాంప్రసాద్ కోసనా అమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

# 'కేజిబివి"లో గిరిజన విద్యార్థినులకు అస్వస్థత

**- బాధ్యులపై చర్యలకు సిపిఎం డిమాండ్**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో 'కేజిబివి' విద్యార్థినిలు అస్వస్థత కు కారణమైన బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన విద్యార్థులకు మెనో సక్రమంగా అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల 14మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన బాలికల పట్ల ఇంత నిర్లక్ష్యం జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మట్ల వాణిశ్రీ, జిల్లా కమిటీ సభ్యులు కె.శాంతిరాజు మాట్లాడుతూ బుధవారం పప్పన్నం, సాయంత్రం బీట్ రూట్ కూరతో పాటు వుడికి వుడకని భోజనం పెట్టడం వల్లే పిల్లలు అస్వస్థతకు లోనయ్యారని సిపిఎం బృందం పర్యవేక్షణలో పిల్లలతో మాట్లాడం బట్టి రుజువైందన్నారు. ఈ సంఘటన జరగడానికి కారణం వై.రామవరం మండలం తోటకూరపాలెం కేజీబీవి ఎస్.ఓ నిర్లక్ష్యంతోపాటు పై అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగానే ఈ సంఘటన జరిగిందని సిపిఎం పార్టీ ఆరోపించారు. తోటకూరపాలెం కేజీబీవీ స్కూల్‌లో చదువుతున్న గిరిజన బాలికలు అస్వస్థతకు గురయ్యి 14 మంది విద్యార్థులు చవిటిదిబ్బలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నట్టు మీడియా ద్వారా వచ్చిన కథనాన్ని బట్టి విషయం తెలుసుకొని పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. చవిటిదిబ్బలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న తొమ్మిది మంది బాలికలను పరామర్శించి, బాలికల ఆరోగ్య పరిస్థితిని మెడికల్ ఆఫీసర్స్‌ను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. బాలికల ఆరోగ్య పరిస్థితి కొంతవరకు బాగానే ఉన్నా మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నట్టు తెలిపారు. తొలుత అక్కడనుండి తోటకూరపాలెంలో ఉన్న కేజీబివి స్కూల్‌కి వెళ్లి బాలికలతో మాట్లాడగా స్కూల్‌లో పెట్టే భోజనం సక్రమంగా వండడం లేదని, దానివల్ల భోజనం చెయ్యడానికి చాలా ఇబ్బంది పడుతున్నామని, బాత్ రూమ్‌లు సరిపోవడం లేదని, డార్మెటరీలు సరిపోక క్లాస్ రూమ్‌లో పడుకుంటున్నామని బాలికలు వారి ఇబ్బందులు విన్నవించుకున్నారు. కేజిబీవీలోని సమస్యలన్నీ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేటట్లు చూస్తామని, చక్కగా చదువుకోమని చెప్పడం జరిగిందన్నారు. కాబట్టి ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి ఇలాంటి సంఘటనలు మరలా పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ తరపున వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు జి.మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**- ఎమ్మెల్యే కొండబాబు**





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కాకినాడ బార్ అసోసియేషన్ నందు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పట్టభద్రులను కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహనతో పాటు సేవాగుణం ఉన్న వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్ ను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మనకి ఇచ్చారని, పట్టభద్రుల సమస్యలపై తన గళాన్ని శాసనమండలలో వినిపించే రాజశేఖర్‌ను తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ శ్రీనివాస్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** నేను సైతం స్వచ్ఛంత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన వాహనాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించు కోవడానికి నడచి వెళ్లే భక్తులకు ఈ అన్నదాన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన సంస్థ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలను ప్రజలకు అందించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, తోట స్వామి, తాడి మోహన్ రెడ్డీ, సేవ సంస్థ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి -ముద్రగడ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని వైసీపీ పార్టీ పత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు సూచించారు. శుక్రవారం ఏలేశ్వరం జేవిఆర్ ట్రస్ట్ చైర్మన్ జువ్వన వీర్రాజు, వీర రాఘవమ్మ, దక్షిణ దేశ తీర్థయాత్రల రెండు బస్సులను, ముద్రగడ గిరిబాబు, బస్సులకు జెండాలు ఊపి ప్రారంభించారు. జువ్విన వీర్రాజు,వీర రాఘవమ్మ దంపతులు, ముద్రగడ గిరిబాబుకి సాలువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జూన్ వీర్రాజు మాట్లాడుతూ వ్యయ ప్రయాసలు కోర్చి రామేశ్వరం వంటి దక్షిణ దేశ యాత్రలను చేయలేని వారికి తమ వంతుగా సాయి అందిస్తున్నామని ప్రతి ఒక్కరూ భక్తి ముక్తి పొందాలని సదుద్దేశంతో ఈ తీర్థయాత్రల కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ యాత్రలో తమతో పాటు ప్రయాణించే తోటి ప్రయాణి కులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, బొద్దిరెడ్డి గోవిందు, సుంకర రాంబాబు, లోగిసు శేఖరు,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 300 కేజీల గంజాయితో కేరళకు చెందిన ఒక ముద్దాయిని అరెస్ట్ చేసిన గండేపల్లి పోలీసు



జగ్గంపేట, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆధ్వర్యంలో నేషనల్ హైవే పై ప్రత్యేక దృష్టి పెట్టి వాహనాలను చెక్ చేస్తున్న క్రమంలో గురువారం మధ్యాహ్నం గండేపల్లి ఎన్ టి రాజాపురం వద్ద 360 కేజీల గంజాయి తో కేరళకు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో భాగంగా 8076 నెంబర్ గల కంటైనర్ ఒక షిఫ్ట్ కారు 5767 ని హొండా మోటార్ వెహికల్ 1708 నీ ఒక సెలఫోన్ ని స్వాధీనం చేసుకున్నారు. 18 బస్తాలు (360 కేజీలు) గంజాయి ని మొత్తం సొత్తు విలువ 26,79,750 గా సీఐ వైఆర్కే తెలిపారు. సబు చూతంపరంబిల్ దేవస్సి అనే ముద్దాయిని అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు వ్యక్తుల కోసం ప్రత్యేక బృందాలను పంపడం జరిగిందని జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు.

## 8వ తీదీన స్వామి, అమ్మవార్లకి పాంచానిక ద్వజారోహణ దివ్య కళ్యాణ మహోత్సవం



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామ చంద్రపురం మండలం ద్రాక్షారామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ది.08.02.25 స్థిరవారం రాత్రి 11:05 నిమిషాలకు ఒకే వేదికపై శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామివారికి శ్రీలక్ష్మి సమేత శ్రీ నారాయణస్వామివారికి శ్రీ చండికా సమేత సూర్యశ్వర స్వామివారికి పాంచానిక ద్వజారోహణ దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసియున్నామని కావున భక్తకోటి యావన్మంది ఈ దివ్య కళ్యాణ మహోత్సవములలో పాల్గొని శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించవలసింది గా దేవస్థాన కార్యనిర్వహణాధికారిని అల్లు వెంకట దుర్గా భవాని తెలిపారు.

## నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా

## ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్, టైటిల్ గెలుచుకునేది ఎవరు?

**- ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. ఆరంభం నుంచి మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు పాపులర్ షో సరిగమప సీజన్ 16- ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ఉత్కంఠగా సాగిన సరిగమప సీజన్ -16 ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే, ఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో. ఈ సీజన్‌కు ప్రముఖ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్లో ఎంపికైన గాయనీగాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలొడీస్ మూడు జట్లుగా పోటీపడ్డారు. ఈ జట్లకు ప్రముఖ గాయకులు రేవంత్, రమ్య బెహర, అనుదీప్ దేవ్ మెంటర్లుగా వ్యవహరించారు. మెంటర్స్ మార్గదర్శకత్వంలో సోలో, డ్యూయెట్, గ్రూప్ యాక్ట్స్ వంటి క్లిష్టమైన రౌండ్లను ఎదుర్కొని ఆరుగురు కంటెస్టెంట్స్ గ్రాండ్ ఫినాలేకు చేరుకున్నారు. ఆరంభం నుంచీ అద్భుతమైన ప్రదర్శనలతో రాణిస్తున్న సాత్విక్, మేఘన, వైష్ణవి, మోహన్, అభిజ్ఞ, మానస ఫినాలేకు చేరుకుని టైటిల్ బరిలో నిలిచారు. ఈ ఆరుగురు సరిగమప 16-ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్ కోసం పోటీపడనున్నారు. ఉత్కంఠగా సాగనున్న ఈ గ్రాండ్ ఫినాలేకు తండేల్ చిత్ర బృందం నుంచి హీరో నాగచైతన్య, హీరోయిన్ సాయి పల్లవి, నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతేకాదు సీనియర్ నటి రాధ, హీరో విశ్వక్ సేన్ ఈ ఫినాలే ఎపిసోడ్కి హాజరై ఫైనలిస్టో ఉత్సాహం నింపారు. ప్రముఖ గాయని మంగ్లీ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వగా, సీరియల్ నటులు నిసర్గ గౌడ, ప్రీతి శర్మ, అభినవ్, సంగీత, పృథ్వీ, సాయికిరణ్ హాజరై ఫైనలిస్టులకు తమ మద్దతు తెలిపారు. రసవత్తరంగా సాగే ఈ గ్రాండ్ ఫినాలేలో ఫైనలిస్టులు పలు మ్యూజికల్ రౌండ్లలో పోటీపడి ప్రేక్షకులను అలరిస్తారు. ఈ గ్రాండ్ ఫినాలేలో గెలిచిన కంటెస్టెంట్ సరిగమప 16-ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్తోపాటు పదిలక్షల నగదుని కూడా గెలుచుకోనున్నారు. హోరాహోరీగా సాగే ఈ సంగీత సమరంలో నిలిచి గెలిచేదెవరో తెలుసుకోవాలంటే తప్పకుండా చూడండి సరిగమప 16- ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే మీ జీ తెలుగులో మాత్రమే.

## ఈ నెల 9నుండి ఆధ్యాత్మిక పీఠంలో జ్ఞాన చైతన్య మహా సభలు

**- శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నందు ఫిబ్రవరి 9,10,11 వ తేదీల్లో 97 వ వార్షిక జ్ఞాన చైతన్య మహాసభలు నిర్వహిస్తున్నట్లు పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు తెలిపారు. శుక్రవారం పిఠాపురం కాకినాడ రోడ్డు నందలి పీఠం ప్రధాన ఆశ్రమం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా అధ్యక్షతన వార్షిక జ్ఞాన చైతన్య మహాసభలు నిర్వహిస్తు న్నామన్నారు. మూడు రోజు లపాటు నిర్వహించే ఈ సభల్లో దేశ విదేశాల నుండి సుమారు 36 వేల మంది సభ్యులు పాల్గొంటారని తెలిపారు. సభల్లో పాల్గొనే సభ్యులకు పీఠం వద్ద భోజన సదుపాయం ఏర్పాటు చేసామన్నారు. పీఠాధి పతి ఉమర్ ఆలీషా మాట్లాడుతూ... 1472 వ సంవత్సరంలో స్థాపించ బడిన ఈ పీఠం గత 553 సంవత్సర ములుగా ఆర్ష సూఫీ వేదాంత సారాన్ని ఏకత్వ రూపంగా ప్రబోధి స్తోందని అన్నారు. క్రీ. శ.1928 నుండి పంచమ పీఠాధిపతి నిర్వాణా నంతరం ప్రతీ ఏటా... పవిత్ర మాఘ మాసం శుక్ల పక్షం నందు మూడు రోజులు పాటు తాత్విక విజ్ఞానాన్ని సాధారణ మానవునికి, సామ్రాజ్య నేతలకు బోధిస్తూ మహా సభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మధుసూధనరావు, అశోక్, పిఠాపురం సీఐ శ్రీనివాస్, ఎస్ ఐ జాన్ భాషా, పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు ఎన్ టివి, వర్మ, పింగళి ఆనంద్, ఏవీవి సత్యనారాయణ, మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## కొలతల ప్రకారం సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించాలి

**- ఆర్ఎస్ఆర్‌కి క్షేత్ర స్థాయిలో కొలతలు సరిపోవాలి**

**- నిర్దేశించుకున్న సమయపాలనలోగా రీ సర్వే పూర్తి చేయాలి - కలెక్టర్ పి.ప్రశాంతి**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** శుక్రవారం సాయంత్రం ఖండవల్లి సచివాలయంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి , ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా సర్వే అధికారి బిలక్ష్మి నారాయణ తో కలిసి పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో రీసర్వే పురోగతిని సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, రెవిన్యూ సర్వే రికార్డ్ క్షేత్ర స్థాయి భూమిపై డేటాను సర్వే చేసే సమయంలో రెండు రికార్డ్‌ల వివరాలు సరిపోవాలని, సర్వే సమయంలో అటువంటి సమస్యలు గుర్తించడం జరిగిందా అని ప్రశ్నించారు.

క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే సర్వేబృందం జవాబుదారీ తనం కలిగి ఉండాలని ఆదేశించారు. జియోలొకేషన్ రికార్డ్ , ఇమేజ్ ఫీచర్‌లను ధృవీకరించడానికి భూమిపై వాస్తవికత ఆధారంగా గ్రౌండ్ ట్రూటింగ్ సహాయపడుతుందన్నారు. గ్రౌండ్ ట్రూటింగ్ ద్వారా భూముల సరిహద్దులను గుర్తించడం సులభతరం చేస్తుందని, ఎటువంటి వివాదాలు తావులేకుండా పారదర్శకంగా ఉండేలా తోడ్పాటు పడుతుందని తెలిపారు. కొలతల ప్రకారం లేని పక్షంలో ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగింది, సంబంధించిన యజమానులకు నోటీసు జారీ చేసి వాస్తవ భూ కొలతలు ఆధారంగా సర్వే నెంబర్ లో ఉన్న భూమి సరిపోవాలని స్పష్టం చేశారు. రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , మార్గదర్శకాలు మేరకు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. రీ సర్వే లో అభ్యంతరాలు ఉంటే వాటిని అర్జీదారులు సంతృప్తి చెందేలా చూడాలని , ఆమేరకు పరిష్కారం చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఈరోజుకి ఆరోజు క్షేత్ర స్థాయి లో సర్వే వివరాలు, సర్వే రికార్డులను అనుసరించి బేరీజు వేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో పెరవలి మండలం క్షేత్ర స్థాయి సర్వే సిబ్బంది, రెవిన్యూ అధికారులు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు యాక్షన్ టీం సభ్యుల సమాచారం ఇవ్వండి

**- లక్షల రూపాయల నజరానా తీసుకెళ్లండి**

**- వారాంతపు సంతలో ప్రచారం**



**చింతూరు, మేజర్‌న్యూస్ :** మావోయిస్టుల యాక్షన్ టీం సభ్యుల సమాచారం తమకు తెలియజేయాలని అలా తెలియజేసిన వారికి ఐదు నుండి 10 లక్షల రూపాయల నజరానా ఉంటుందని చింతూరు యస్ఐ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి సంతలో విస్తృత ప్రచారం చేశారు. ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల సరిహద్దుల్లో సంచరిస్తున్న గిరిజన ద్రోహులైన మావోయిస్టు యాక్షన్ టీం సభ్యుల సమాచారాన్ని తమకు అందించాలని సంతలో విస్తృత ప్రచారం చేశారు. ఈ మేరకు 18 మంది పేర్లతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఎవరైనా కనిపిస్తే తమకు గాని, ఉన్నతాధికారులైన సిఐ, డియస్పి, ఒయస్‌డి, యస్‌పి లకు సమాచారం ఇస్తే లక్షల రూపాయల నజరానా ఉంటుందని, సమాచారం తెలిపినవారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి శని, ఆదివారం శెలవు దినాల్లో నామినేషన్లు స్వీకరించబడవు..

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గంనకు సంబంధించి ఎన్నికల కమీషన్ వారు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ది.03.02.2025 నుండి ది.10.02.2025 (సెలవు దినాలు మినహాయించి) నామినేషన్లు స్వీకరించబడును. నేగోషియబుల్ ఇనస్ట్రుమెంట్ యాక్ట్ ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం వారు ఇచ్చిన ఉత్తర్వులు అనుసరించి, ది.08.02.2025 (రెండవ శనివారం) మరియు ది.09.02.2025 (ఆదివారం) తేదిలలోతూర్పు-పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజక వర్గంనకు సంబంధించి నామినేషన్లు స్వీకరించబడవని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.

## మండలంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : శుక్రవారం పెద్దాపురం మండలంలో ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కట్టమూరు గ్రామంలో గల రైతు సేవా కేంద్రం వద్ద అగ్రికల్చర్ ఎడిఎ ఎన్.దైవకుమార్ మాట్లాడుతూ రైతులందరూ సామూహికంగా ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టాలని, ఎలుకలను సేద్య, యాంత్రిక పద్దతులు, జీవ పద్దతులు, రసాయన పద్దతుల ద్వారా నివారించవచ్చునని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా రైతులకు వరిపొలం నందు ఎలుకల మందు పెట్టే విధానం చేసి చూపించడం జరిగింది. గోరింట గ్రామంలో వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్, ఏఇఓ ప్రసాద్ దివిలి, పులిమేరులో ఈ కార్యక్రమాలలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

**– ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద్, ఎస్వీఎస్ఎన్ వర్మ**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పీలా గోవింద్, మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కోరారు. పిఠాపురం మండలం విరవాడ, కోలంక గ్రామాల్లో గల పట్టభద్రుల ఓటర్లను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసిరెడ్డి ఏసు దాసు, సకుమళ్ల గంగాధర్, కోలారాజు, చిన్న, కందా శేషగిరి, రాంబాబు ఎలుబండి బాబులు, మడికి ప్రసాద్, గణేష్ , నాగేంద్ర అప్పలస్వామి మరియు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# నగరంలోని పార్కులు థీమ్స్ పార్క్‌లు అభివృద్ధి చేయాలి

- **పుష్కరాల నాటికి రాజమహేంద్రవరం నగరం పర్యటన ఆకర్షణలో పార్కులు కీలకం కావాలి**
- **పిల్లలకి విజ్ఞానం ఆనందం కలిగించే విధంగా పార్కుల అభివృద్ధి చేపట్టాలి**
- **కడియం నర్సరీ ప్రాంతాల్లో పర్యాటక ప్రదేశాలు అభివృద్ధిపై సమీక్ష**
- **జిల్లా కలెక్టర్ ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నగరంలోని పార్కులను మూస పద్ధతిలో కాకుండా ఒక ప్రత్యేకత కలిగిన థీమ్ లతో కూడి నగరవాసులను, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రశాంతి స్పష్టం చేశారు. 2027 పుష్కరాల నాటికి ఆమేరకు పనులు పూర్తి చెయ్యాలని తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సెవెన్ హిల్స్ అసోసియేట్స్ ఆధ్వర్యంలో నగరంలోని 26 పార్కు లు , నగరవనం అభివృద్ధి పై ప్రతిపాదించిన ముసాయిదా పిపిటి ని మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ తో కలిసి కలెక్టర్ ప్రతిపాదిత ప్రాజెక్ట్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, నగరంలోని 26 పార్కులను ఆయా పార్కుల అభివృద్ధి ఒక ప్రత్యేకత కలిగి ఉండేలా చూడాలని సూచించారు. ఇప్పటికే నగరంలో కంబాల చెరువు పార్కు, దానవాయి పేట, ప్రకాశ్ నగర్, జేఎన్ రోడ్డు, ఏవీ అప్పారావు రోడ్డు, వంటి ప్రాంతాల్లో పార్కులు అభివృద్ధి చేశామని, వాటికి మరింత విలువ ఆధారితమైన విధానంలో పార్కుల అభివృద్ధి చెయ్యాల్సి ఉందన్నారు. కేవలం పార్కులు విశ్రాంతి కో, పిల్లల ఆటలకో పరిమితం కాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రాంతాల వారీగా థీమ్ పార్కులు ఆటలకు, జిమ్, యోగా , డ్యాన్స్ , మెడికేటెడ్ ప్లాంట్స్ , మ్యూజిక్, డ్యాన్స్, రాక్ గార్డెన్, శారీరక వ్యాయామం, స్పోర్ట్స్, వాటర్ షో , అడ్వెంచర్ స్పోర్ట్స్, ఫ్లవర్, బర్డ్, వ్యర్థాల నుంచి విభిన్న ఆకృతుల కలయిక, ఇక్కడి సంస్కృతి సంప్రదాయాల ఆధారంగా వినూత్న డిజైన్లు రూపొందించడం ద్వారా వివిధ రకాల ప్రతిపాదనలతో పార్కుల ఏర్పాటు చేయలన్నారు. పిల్లలకి ఆహ్లాదం కలిగించేలా పార్కులు ఉండేలా చూడాలని కలెక్టర్ ప్రశాంతి సూచించారు. పెద్ద వారి నుంచి చిన్నారుల వరకు అన్ని వర్గాల వారికి ఆసక్తి, పార్కులకి రావాలనే ప్రేరణ కలుగ చేయాలన్నారు. అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి వాటి మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పర్యాటక, హార్టికల్చర్, రెవిన్యూ, పంచాయతీ రాజ్ అధికారులతో కడియం నర్సరీ ప్రాంతాల్లో పర్యాటక ప్రదేశాలు అభివృద్ధి పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే కడియం ప్రాంతాన్ని పర్యటక పరంగా ఆకట్టుకునే రీతిలో అభివృద్ధి ప్రభుత్వ ప్రవేటు భాగస్వామ్యంతో కడియం నర్సరీలను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దేలా నర్సరీ ప్రతినిధులతో సంప్రదించడం, కార్యరూపం దాల్చడం జరిగిందన్నారు.

కడియం నర్సరీలను పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే విధంగా వివిధ రకాల అంశలతో కూడిన బోటింగ్, స్టాల్స్, జిప్ లాగ్, అడ్వంచర్ స్పోర్ట్స్ తదితర అంశాల సమ్మేళనంగా రూపొందించిన రూట్ మ్యాపింగ్ పై సూచనలు చేశారు. ఉపాధి స్టాల్స్, బోటింగ్ ప్రతిపాదన కోసం లే అవుట్ పై అధికారులు వివరించడం జరిగింది. వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ పాత్‌లు పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి విద్యుత్తు ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరవనం అభివృద్ధి పై వినూత్న ఆలోచనలతో ముందుకు రావలసి ఉందని మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ పేర్కొన్నారు. ఇకో ఫ్రెండ్లీగా అభివృద్ధి చెయ్యడం ద్వారా పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రణాళిక తయారు చేసిన పిపిటిని పరిశీలించారు.

ఈకో ఫ్రెండ్లీ విధానంలో ప్రకృతి వనరుల పరిరక్షణ మరియు పార్కులలో పచ్చదనం పెంచడానికి, సోలార్ ప్యానెల్స్ ద్వారా విద్యుత్తు ఉత్పత్తి, వాటి ద్వారా అక్కడి లైటింగ్ సిస్టమ్ పనిచేసే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగిందని సెవెన్ హిల్స్ అసోసియేట్ ప్రతినిధులు వివరించారు.

## అన్నదాన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ శ్రీనివాస్





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** నేను సైతం స్వచ్ఛంత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన వాహనాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి నడచి వెళ్లే భక్తులకు ఈ అన్నదాన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన సంస్థ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలను ప్రజలకు అందించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, తోట స్వామి, తాడి మోహన్ రెడ్డి, సేవ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ పై విద్యార్థులకు ప్రతిభా అవార్డులు




**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవాల సందర్భంగా ముదినేపల్లి విద్యార్థులు కైకలూరు ఆటపాక పక్షుల కేంద్రంలో నిర్వహించిన వ్యాసరచన,క్విజ్ ,పక్షుల మట్టి బొమ్మలు తయారీలో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ముదినేపల్లి గౌతమ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ కే సుబ్బయ్య ఆధ్వర్యంలో తరలి వెల్లి పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారిని పాఠశాలకరస్పాండెంట్ మదన్,ఉపాధ్యాయులు అభినంది ంచారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు ఇవే

**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** విద్యుత్ మరమ్మత్తులు కారణంగా ముదినేపల్లి , పెదపాలపర్రు సబ్ స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాలలో నెల 8 ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు గుడివాడ డివిజనల్ ఇంజనీర్ జిబి ఇంజనీర్ జి బి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

## టిడిపి బీసీ నేత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కూరాకుల వీర వెంకట సత్యనారాయణ తండ్రి శ్రీమన్నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంవటేశ్వర రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంటా బాబ్జి,ఏలేటి సత్యనారాయణ,పెద్దిరెడ్డి శ్రీనివాస్, కూనపాము రామారావు, యుగంధర్, వాసిరెడ్డి చందు, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాధవాయిపాలెం రేవులో ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీడీవో



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల సందర్భంగా నర్సాపురం నుండి తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి వెళ్లే మాధవాయపాలెం రేవులో ఏర్పాట్లను ఇన్చార్జ్ ఎంపీడీవో వీరభద్ర రావు పరిశీలించారు. శుక్రవారం రాత్రి అంతర్వేది గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం జరగన ఎన్నందున నరసాపురం నుండి పంటు ద్వారా గోదావరి దాటే యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాల ని నిర్వాహకులను కోరారు. శుక్రవారం సాయంత్రం నుండి అధి క సంఖ్యలో భక్తులు రేవు దాటే అవకాశం ఉన్నదని దీనిని గమని ంచి రేవు పాటదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యాత్రికు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సీనియర్ అసిస్టెంట్ సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ పిఠాపురం మండల అధ్యక్షునిగా అడపా రఘు

**– శుభాకాంక్షలు తెలియజేసిన పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వంగా గీత విశ్వనాథ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఠాపురం మండల అధ్యక్షునిగా పిఠాపురం మండలం విరవాడ గ్రామానికి చెందిన అడపా రఘు నియమితులయ్యారు. వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.

అడపా రఘు నియామకంపై పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ అభినందనలు తెలియజేశారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అడపా రఘు మాట్లాడుతూ...తనపై నమ్మకముంచి తనను పిఠాపురం మండల అధ్యక్షునిగా నియమించిన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి, పిఠాపురం ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పటిష్టతకు కష్టపడి పనిచేస్తానని తెలిపారు. పిఠాపురం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా ఎంపికైన అడపా రఘుకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## ఏపీఓ సురేష్ కుమార్‌కు ఘన సత్కారం



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాజవొమ్మంగి ఉపాధి హామీ ఏపీ ఓ గా విధులు నిర్వహించి పాడేరు అసిస్టెంట్ విజిలెన్స్ అధికారిగాబదిలిపై వెళ్ళిన ఏపీఓ సురేష్ కుమార్ కు మండలానికి చెందిన ఉపాధి హామీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. శుక్రవారం మండలంలోని జడ్డంగి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో ఏపీఓ రెడ్డి బాబు ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపిడి రాంబాబు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత సురేష్ కుమార్‌కు పుష్ప గుచ్చాలు అందచేసి దుశాలువాలతో ఘనంగా సత్కరించారు.సురేష్ కుమార్ మండలంలో 2 సంవత్సరాలు మూడు నెలలపాటు పనిచేసి విశేష సేవలుఅందించారని లేబర్ టార్గెట్ అచీవ్మెంట్‌లో గత రెండు ఏళ్ల నుండి రాజవొమ్మంగి మండలం జిల్లాలోనే మొదటి స్థానంలో రావడానికి సురేష్ కుమార్ విశేష కృషి చేశారని ఏపిడి రాంబాబు అన్నారు. సన్మానం గ్రహీతసురేష్ కుమార్ మాట్లాడుతూఈ ఏడాది కూడా లేబర్ టార్గెట్అచీవ్మెంట్లో మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేస్తున్నామన్నారు. అలానే విది నిర్వహణలో సహకరించిన కార్యాలయ, ఫీల్డ్ సిబ్బంది అందరికీ సురేష్ కుమార్ కృతజ్ఞతలు తెలపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రెడ్డి బాబు, అడ్డతీగల మండల ఏపీఓ అరవాలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొని సురేష్ కుమార్ సేవలను కొనియాడారు.

## గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

**– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం రంపచోడవరం మండలం వాడపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలన్నారు. ఎవరికైనా విద్యార్థులకు అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రతిరోజు మెనూ అమలు చేయాలన్నారు. అదేవిధంగా వై.రామవరం మండలం కోట సచివాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సచివాలయంలో ఎంతమంది సిబ్బంది ఉన్నది ఈ పనులు నిర్వహించుచున్నది ఆయన ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది ప్రతిరోజు సకాలంలో వీధులకు హాజరై ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన అన్నారు. చింతలపూడి రహదారి మధ్యలో ఉన్న కాలువపై నిర్మిస్తున్న వంతెన పనులు ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. తోటకూరపాలెంలోని కేజీబివి పాఠశాలలో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## డ్రస్‌లు పంపిణీ అభినందనీయం





కాకినాడ, మేజర్ న్యూస్ : ఈనెల 8, 9 తేదీలలో వరంగల్ జిల్లాలో జరగనున్న ఉభయ తెలుగు రాష్ట్రల ఓపెన్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొనే జట్టుకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ డ్రస్‌లు పంపిణీ చేయడం అభినందనీయం అని సిటి బాల్ బ్యాట్మెంటన్ క్లబ్ నాయకులు దొంతమూరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్‌లో గల జిల్లా క్రీడా మైదానంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంటులో పాల్గొనే క్రీడాకారులకు డ్రస్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సిటి బాల్ బ్యాట్మెంటన్ క్లబ్ నాయకులు దొంతమూరి అశోక్ కుమార్ అధ్యక్షత వహించగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీస్ ముఖ్యఅతిధిగా పాల్గొని ఉభయ తెలుగురాష్ట్రల ఓపెన్ బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్లో పాల్గొనున్న జట్టుకు డ్రస్సులను బహుకరించారు. ఈ సందర్భంగా దొంతమూరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సానా సతీష్ బాబు ఫౌండేషన్, హరీష్ స్పోర్ట్స్ డి.ఎస్.ఎ. గ్రౌండ్‌లో ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయన్నారు. త్వరలో కాకినాడ సిటి క్రీడాకారులకు బాల్ బ్యాట్మెంట్ టోర్నమెంట్ను ఏర్పాట్లు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాట్మెంటన్ జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సూరంపూడి

**– ఎమ్మెల్యే నానాజీను కలిసిన డీలర్స్ అసోసియేషన్ కమిటీ**





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వలసపాకల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సూరంపూడి కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా శుక్రవారం నూతన కమిటీ తో కలసి స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి గజమాలాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ నానాజీ నూతన అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. డీలర్స్ అసోసియేషన్ కి అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తామని ప్రజలకు మేలు చేసే విధంగా నూతన కమిటీ పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సూరంపూడి కిషోర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సహాయ సహకారాలతో, పెద్దల సూచనలతో కమిటీకి మంచి పేరు వచ్చేలా పని చేస్తామని డీలర్ల సమస్యలు పరిష్కరించే విధంగా నూతన కమిటీ పనిచేస్తుందని అదే సమయంలో ప్రజలకి సేవల విషయంలో నిస్వార్థంగా పని చేస్తామని అన్నారు. నూతన అసోసియేషన్ ప్రెసిడెంట్ ను మాజీ అధ్యక్షుడు కోటిపల్లి శ్రీనివాస్, రూరల్ మండలంకు చెందిన డీలర్లు అభినందించారు. అనంతరం యువ నాయకులు పంతం సందీప్ ను నూతన కమిటీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం రేషన్ డీలర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** బాల బాలికలతో పనిచేయించడం చట్టరీత్యా నేరమని వారు తప్పనిసరిగా చదువుకునే విధంగా చట్టాలు ఉన్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అన్నారు. శుక్రవారం వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా వెట్టి చికారీ వ్యవస్థ పై గోడ పోస్టర్ ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భముగా జెసి ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వెట్టి చికారీ వ్యవస్థ నిర్ములనకు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ ను పూర్తిగా రూపమాపేందుకు సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. సమాజంలో వెట్టిచాకిరి కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప కార్మిక కమీషనర్ పి. శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ ఏ. శ్రీనివాస్, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, సిడబ్ల్యూసి చైర్మన్ పి.వెంకటేశ్వర రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, మహిళా పోలీస్ ఎస్ఐ వి. కాంతిప్రియ , ఐసిడిఎస్ పిడి పి.శారద, డిసిపివో సూర్యచక్రవేణి, పలువురు కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.